ప్రజాశక్తి

ఆదివారం 20 అక్టోబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





హెల్మెట్లు తప్పనిసరి : డిఎస్‌పి

ప్రజాశక్తి-కందుకూరు

వాహనచోదకులు విధిగా హెల్మెట్లు పెట్టుకుని వాహనాలు డ్రైవ్ చేయాలని లేదంటే ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం కందుకూరు పట్టణంలో హెల్మెట్లు ధరించి పోలీసులు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద జరిగిన అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రోడ్లపై అతివేగంగా పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. విధిగా హెల్మెట్ ధరించా లన్నారు. కారులలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాల న్నారు.. కందుకూరు సిఐ కె వెంకటేశ్వరరావు, కందుకూరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సాంబశివయ్య తదితరులు పాల్గొన్నారు.



కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

యానిమేటర్ల అక్రమ తొలగింపుపై

హైకోర్టు అక్షింతలు

అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో వెలుగు అధికారులు సతమతం



కందుకూరులోని వెలుగు కార్యాలయం ఇదే..

ప్రజాశక్తి-కందుకూరు

తమకు లేని అధికారాలను చలాయిస్తున్న వెలుగు అధికారులకు హైకోర్టు అక్షింతలు వేసింది. గ్రామైక్య సంఘాల యానిమేటర్లను వెలుగు అధికారులు ఎలాంటి అధికారాలు లేకుండానే తొలగించడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. డ్వాక్రా సంఘాల పరిధిని మెరుగుపరచడం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలనను అమలు జరిపేందుకు ఊరూర గ్రామైక సంఘాలు ఏర్పాటైన విషయం తెలిసిందే .గ్రామీణాభివృద్ధి శాఖ, సమగ్ర గ్రామీణాభివద్ధి సంస్థ ,గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీల అజమాయిషిలో పనిచేసే గ్రామైక్య సంఘాలకు యానిమేటర్ల పేరిట సిబ్బంది ఉంటారు. ఈ సిబ్బందికి నెలకు రూ. 8500 గౌరవ వేతనం లభిస్తుంది. గ్రామైక్య సంఘాల తీర్మానాల ద్వారా యానిమేటర్లను నియమిస్తారు. ఈ గ్రామైక్య సంఘాలు పరస్పర సహాయ సహకార చట్టం కింద ఏర్పాటు అవుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ సంఘాలు సహకార చట్టం పరిధిలోనివి. అంటే స్వయం ప్రతిపత్తి సంఘాలు. ప్రత్యక్షంగా ప్రభుత్వ అధికారుల జోక్యం ఈ సంఘాలలో ఉండ కూడదు. ఈ సంఘాలు తామే రూపొంది ంచుకున్న నియమనిబంధనల ప్రకారం పని చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం 2019లో ఓ సర్క్యులర్‌లో ఈ విషయం స్పష్టం చేసింది. అయితే కందుకూరు నియోజకవర్గంలో ఇటీవల అధికారులు కొందరు యానిమేటర్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే తొలగిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలురైన మహి ళలను యానిమేటర్లుగా నియమించుకోవడానికి పాతవారిని అక్రమంగా తొలగిస్తున్నారు. నియోజ కవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఇప్పటికే ఈ అక్రమ అనధికారిక తొలిగింపులు ప్రారంభ మయ్యాయి.గుడ్లూరు మండలానికి చెందిన 11మంది యానిమేటర్లు తమ అనధికార తొలిగి ంపులను ప్రశ్నిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. చినలాటిరిపికి చెందిన గంగాడి ప్రసన్న, గుడ్లూరుకి చెందిన మోటుపల్లి సునీత ,రాళ్లపాడుకు చెందిన ఎర్రజొన్న తిరుపతమ్మ తదితర యానిమేటర్లు ఈ విషయంపై హైకోర్టులో దావా వేశారు. దీంతో వెలుగు అధికారులు అనధికారికంగా యానిమేటర్ల విధులను అడ్డుకోవడాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి తప్పు పెట్టారు. ఈ మేరకు ఆయన ఈనెల 4న ఆదేశాలు జారీ చేశారు. జస్టిస్ సుబ్బారెడ్డి ఈ మేరకు రాష్ట్ర గ్రామీణ అభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ,గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సొసైటీ గుడ్లూరు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లకు ఆదేశాలు ఇచ్చారు. విషయం ఏమిటంటే హైకోర్టు ఆదేశాలను అధికార పార్టీ నాయకులు పట్టిం చుకోవడం లేదు. హైకోర్టు ఆదేశాలతో అధికారులు ఒక్క అడుగు వెనక్కి తగ్గినప్పటికీ అధికార పార్టీ నాయకులు ఏ మాత్రం తగ్గడం లేదు. హైకోర్టుకు వెళ్లిన 11మంది యానిమేటర్లను 'మీరు విధుల్లో చేరితే ఊరుకునేది లేదని అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని తెలిసింది. హైకోర్టు ఉత్తర్వులను వెలుగు అధికారులు అమలు చేస్తారో.. లేక అధికార పార్టీ నాయకులు మాటలకు తలొగ్గుతారో వేచి చూడాలి..

క్రీడారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

శాప్ ఛైర్మన్ రవినాయుడు



మీడియాతో మాట్లాడుతున్న రవినాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యమైన క్రీడారంగానికి సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియం, మొయిలాపాలెం ప్రాంతంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను ఆయన సందర్శించారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పనులను పరిశీలించి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, మరో 15రోజుల్లో ఇండోర్ స్టేడియంను వినియోగంలోకి తీసు కురావాలని ఆదేశించారు. నగరంలోని ఏసి సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంను పరిశీలించి నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనపై సమీక్షించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి కేపీటీలు, ఇండోర్ స్టేడియంలు, అవుట్‌డోర్ స్టేడియంలు, డీఎస్ఏ వసతిగృహాలు, క్రీడారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టున్నామని తెలిపారు.


సమస్యల పరిష్కారానికి 'శాప్' కృషి చేయాలి : బీద

క్రీడారంగంలోని సమస్యల పరిష్కారానికి శాప్ కృషి చేయాలని, గత ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎంఎల్‌సి బీద రవిచంద్ర యాదవ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు శాప్ ఛైర్మన్‌గా రవినాయుడుకి బాధ్యతలు అప్పగించడం సంతోషదాయకమన్నారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో సమస్యలను పరిష్కరించి స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మల్టీపర్పస్ ఇండోర్ హాలును కూడా వినియోగంలోకి తీసుకురావాలని శాప్ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పబ్లిసిటీ పిచ్చితో క్రీడారంగాన్ని పట్టించుకోలేదని, కేవలం ఎలక్షన్ పబ్లిసిటీ కోసం రూ.119కోట్లను ఆడుదాం ఆంధ్రా పేరుతో దుర్వినియోగం చేసిందని విమర్శించారు.

జిల్లా స్పోర్ట్స్ అధికారులతో సమీక్ష

క్రీడారంగం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా ఉన్నారని, ఆయన ఆలోచనలను అందుకునేలా శాప్ అధికారులు, ఉద్యోగులు బాధ్యతా యుతంగా పని చేయాలని శాప్ ఛైర్మన్ అన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో శాప్ ఉద్యోగులు, సిబ్బందితో ఆయన సమీక్షించారు. నెల్లూరు జిల్లాను స్పోర్ట్స్ హబ్‌గా చూడాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. డీఎస్డీఓ ఆర్కే ఎథిరాజులు నెల్లూరు నియోజకవర్గ నాయకులు ,చేజేర్ల వేంకటేశ్వర రెడ్డి ,పలువురునాయకులు ఉన్నారు.

చిత్తశుద్ధి ఉంటే కేసులు నమోదు చేయాలి : కాకాణి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :ఇసుక, మద్యం విషయాల్లో జోక్యం చేసుకుంటే సహించను అని చంద్రబాబు తన సొంత పార్టీ నేతలకు జారీ చేస్తున్న హెచ్చరికల్లో నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు, బ్లాక్‌మెయిల్ చేసిన ఎంఎల్‌ఎలు, మంత్రులపై ఎందుకు ఇప్పటి వరకు కేసులు నమోదు చేయలేదని జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు.. శనివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఈ నాలుగు నెలల పాలనంతా యథేచ్ఛగా దోచుకో తినుకో పంచుకో (డీపీటీ) అని మాజీ మంత్రి ఆక్షేపించారు. ఇసుక, మద్యం పాలసీల్లో అంతా గోల్‌మాల్ అన్న ఆయన, ప్రభుత్వ మాటలకు, చేతులకు ఎక్కడా పొంతన లేదని, ఇసుక మొత్తం దోచుకున్నాక సీనరేజ్ రద్దు అని ప్రకటించారని దుయ్యబట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక ధర వేలల్లో ఉండగా, సీనరేజ్ రద్దుతో కేవలం పదుల్లోనే ఊరట కలుగుతుందని తెలిపారు. ఇసుకలో రూ.800 కోట్ల ఆదాయానికి గండి కొట్టిన కూటమి నేతలు, ఎక్కడికక్కడ యథేచ్ఛగా దోపిడీ చేశారన్నారు. జిల్లాలోనూ కూటమి నేతల దందా కొనసాగుతోందన్న కాకాణి, స్థానిక సూరాయపాలెం ఇసుక రీచ్‌లో రూ.100 కోట్ల ఇసుక దోపిడీకి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్కెచ్ వేశారని ఆరోపించారు. జిల్లాలోని నాలుగు ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలకు ఉన్న ఇసుకకు రూ.114.90 నిర్ణయిస్తే, రూ.36 కే చేస్తామని టెండర్లు వేయడం వెనుక రీచ్‌లను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు చేసిన కుట్ర కాదా? అని నిలదీశారు. ఇసుక రీచ్‌లకు దాఖలైన టెండర్ల నుంచి లాటరీ ద్వారా కాంట్రాక్ట్ ఖరారు చేయాలన్న నిబంధనను మంత్రి నారాయణ ఒత్తిడి మేరకు కలెక్టర్ బేఖాతర్ చేస్తూ, ఎమ్మెల్యేల అనుచరులకు తిరిగి కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీటన్నింటిపై ఈనెల 25న ధర్నా చేస్తామన్నారు.



మాలకొండలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'మాలకొండ'లో ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మాలకొండ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవార్ల దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ఇఒతో ఆలయ అభివద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంఎల్‌ఎ ఆదేశించారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు ఉన్నారు.

నేటి నుంచి సిపిఎం నగర మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు

15వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ ప్రాంతంలో నారు క్రిష్ణయ్యనగర్, పులి బలరామయ్య ప్రాంగణంలో సిపిఎం నగర 25వ మహాసభలు నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ మహాసభల్లో సిపిఎం ప్రధాన నాయకత్వం నగర పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గడిచిన మూడేళ్ల కాలంలో చేసిన పోరాటాలు, సాధించిన విజయాలపై సమీక్షించనున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు కనీస మౌళిక వసతుల కల్పన, వీధి లైట్లు, దోమల నివారణ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, పెన్నా బ్యారేజీకి ఇరువైపుల బలహీన పడిపోయి ఉన్న పొర్లు కట్టలు, వరదముప్పు, జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఇలా అనేక సమస్య పరిష్కారం కోసం రానున్న మూడు సంవత్సరాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించేందుకు ఒక సమగ్రమైన కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలను ఈ మహాసభల్లో రూపొందించుకుంటామన్నారు. మహాసభల ముగింపు సందర్భంగా 21వ తేదిన మినీ బైపాస్ రోడ్డులోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం సెంటర్ నుంచి కార్మికులు, కర్షకులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం బాలాజీనగర్ ప్రాంతంలోని నారావారీ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పురస్కారాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకోని నవంబరు 11న మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ నేపథ్యంలో ఉర్దూ బాషా అభివృద్ధి, సాహిత్య, విభిన్న విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన మహోన్నతులకు జాతీయ స్థాయిలో పురస్కారాలు అందజేస్తుందని, ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనల విడుదల చేశారు. .25వ తేదిలోగా దరఖాస్తులను రాష్ట్ర ఉర్దూ అకాడమి, డోర్ నెంబరు 76-1-6ఏ-1 అండ్ 2, మాలవికా విల్లా , హెచ్.బి.కాలనీ భవానీ పురం, విజయవాడ 520012 చిరునామాకు పంపాలన్నారు. పూర్తి వివరాలకు మైనారిటీ శాఖ కార్యాలయాన్ని పనివేళల్లో సంప్రదించాలన్నారు.

రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శన

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టును శనివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటిమట్టం సుమారు 15 అడుగుల నీరు చేరిందని అధికారులు ఎంఎల్‌ఎకు తెలిపారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నుంచి ఉత్తర కాలువ ద్వారా ఎంత మేర నీరు ప్రాజెక్టులోకి చేరుతుందని అధి.కారులను అడిగి తెలుసు కున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు నీరు చేరిన తర్వాత గేట్లు తెరిచి నీరు క్రింది వైపుకు విడుదల చేసే సందర్భంలో మన్నేరు పరివాహక ప్రాంత గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు,అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

మునగాకు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి-గుడ్లూరు :వివిధ రూపాల్లో మునగాకు తినడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యాన్ని బాగా మెరుగ ఁపరుచుకోవచ్చునని ఐసిడిఎస్ సిడిపిఒ అరుణ అన్నారు. గుడ్లూరు మండలం శాంతి నగరం మానస తిరుపతమ్మ అంగన్వాడి కేంద్రాల్లో మునగాకు పై అవగాహన సదస్సు శనివారం జరిగింది. తల్లులు పిల్లలు మునగాకుని వివిధ రకాల లో కూరలు పచ్చడిలో కారం పొడులు రూపంలో సేవించడం వలన అనేక వ్యాధులు రాకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చునన్నారు. విటమిన్లు పుష్కలంగా ఉండే మునగాకుని నిలువ చేసుకొని ప్రతి ఒక్కరూ సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం టెట్ సెక్టార్ సూపర్వైజర్ కామేశ్వరి అంగన్వాడి కార్యకర్తలు మానస తిరపతమ్మ చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



దర్జీల సమస్యలపై సిఎంకు వినతి

ప్రజాశక్తి-కందుకూరు : మంగళగిరిలోనిటిడిని కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మర్యాదపూర్వంకలిశారు. సందర్భంగా రాష్ట్రవ్యాప్త టైలర్ల సమస్యలను ఆయన దష్టికి తీసుకెళ్లారు.త్వరలో కొత్త పెన్షన్ల కార్యక్రమం మొదలవుతున్న సందర్భంగా. ప్రత్యేకించి టైలర్లకి 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. టైలరింగ్ షాపులకు రాయితీ మీద విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఇవ్వబడుతున్న యూనిఫారం దుస్తులు కుట్టడానికి టైలర్ సంఘాలకి ఇవ్వాలని, టైలర్లకు కంటి చూపు పరీక్షలు చేపించి ఉచితంగా కళ్లద్దాలు సరఫరా చేయాలన్నారు.



సిఎంకు వినతిపత్రం అందజేస్తున్న రఫీ

అధ్యాపకుడు భాస్కరరావుకు నివాళి

పజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేస్తున్న చత్రాశి భాస్కరరావు అకాల మరణాన్ని చింతిస్తూ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు శనివారం మౌనం పాటించారు. కళాశాల అధ్యాపకులు భాస్కర రావు మృధుస్వభావి,స్నేహశీలి, విద్యార్థులశ్రేయస్సు కోసం కష్టపడి బోధన చేసి ఫలితాల సాధనలో ఎంతో కష్టపడే వారని, ఆయన మరణ ం బాధాకరమని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులందరూ భాస్కరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

నేడు కందుకూరులో 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం కందుకూరు మండలంలో ఆదివారం ఉదయం 11.00లకు కోవూరు పంచాయతీ 12.30 గంటలకు పందలపాడు పంచాయతీలలో అంతర్గత సి.సి రోడ్ల శంకుస్థాపన జరుగు తుందని ఎంఎల్‌ఎ కార్యాలయం తెలిపింది. ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటార తెలిపింది.

నివాసాలకు దూరంగా మద్యం షాపులు

ప్రజాశక్తి-నెల్లూరు

జనసంచారానికి దూరంగా, బడి.. గుడి.. చర్చి.. మసీదు వంటి వాటికి దూరంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం సంతపేట ప్రాంతంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా మాట్లాడారు. బాదుల్లా గౌస్ బాషా మస్తాన్ ఉన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయము యందు అంతర్జాతీయ బాలిక దినోత్సవము పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకత్వ,చిత్ర లేఖన లో గెలుపొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకము తో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్ర ఁమంలో డిఎం అండ్‌హెచ్ఓ డాక్టరు ఎం. పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యమును నిర్ణయించుకొని, దానిని సాదించడానికి ప్రణాళిక భద్ధముగా కషి చేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టరు షేక్ .ఖాదర్ వలి మాట్లాడారు. అనంతరం ఈ పోటీలల్లో ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాలు అందజేశారు. డాక్టరు ఏ ఉమామహేశ్వరి, డి ఐ ఓ , డాక్టరు పి ఎల్ దయాకర్ ఎఫ్ పి సి నోడల్ ఆఫీసర్, కె కనకరత్నం డెమో, డి కరుణాకర్ రెడ్డి, డి ఎస్ ఒ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

ప్రజాశక్తి - లింగసముద్రం

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలో రూ. 21.33 లక్షలతో, పెద్దపవని పంచాయతీలో రూ. 12.67 లక్షలతో చినపవని పంచాయతీల్లో రూ. 26.77 లక్షలతో నూతన రోడ్డు పనులకు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గ్రామాలు అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మాణాలతో మన నియోజకవర్గంలో రూ. 15 కోట్లతో నూతన సి.సి రోడ్లు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు వేస్తామని ఎంఎల్‌ఎ తెలిపారు. పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు ఎంపీడీవో శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ తుమాటి గిరిజమ్మ, నాయకులు యల్లావుల మాధవ, గొర్రెపాటి సాంబయ్య, బత్తుల శ్రీనివాసులు, సుబ్బులునాయుడు, భత్తుల శ్రీనివాసులు, పద్మారావు,షేక్ నాయబ్ రసూల్, షేక్ రఫీ,కరిముల్లా సిద్దయ్య, సోంపల్లి మనోహర్ కేశినేని నాగేశ్వరరావు, ఉమ్మనేని నరసింహారావు, ముల్లపాటి చౌదరి, బోయపాటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

'జమిలీ' విధానాన్ని వ్యతిరేకించాలి



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-అనంతసాగరం

జమిలి విధానాన్ని వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. సిపిఎం మండల 3వ మహాసభ ఆమని చిరువెళ్ల గ్రామంలో శనివారం నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మిపతి ఆవిష్కరించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మహాసభకు అధ్యక్షులుగా వేము పెంచలయ్య, దావుద్ బాషా, శ్రీనివాసులు వ్యవహరించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికలు తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. దాని వల్ల రాష్ట్ర స్వయం ప్రతిపత్తి కోల్పోయే అవకాశం ఉందన్నారు.రాష్ట్రాల పెత్తనం మొత్తం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లి పోతుందన్నారు.కేంద్రం చేసే తప్పుడు విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేసే తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. ఈ రోజు ఉత్తర భారత దేశంలో బీజేపీ బలహీన పడుతుందన్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీ బలం పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. మన రాష్ట్రం లో బీజేపీ బలపడానికి జనసేన పవన్ కళ్యాణ్‌ను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.దేశం లో బీజేపీ, టీడీపిపై ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకొని రావడంలో చంద్ర బాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. రాష్ట్రానికి టీడీపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరారు.పార్టీ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మూలి వెంగయ్య,జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్యలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడారు. అనంతరం పార్టీ మండల మహా సభలో ఏడుగురు మండల కమిటీ సభ్యులను, ముగ్గురు సభ్యులను ఆహ్వానితులుగా తీసుకోడం జరిగింది.మండల కమిటీ సభ్యులుగా అన్వర్ బాషా, జి. సుబ్బరాయుడు, ఉప్పలపాడు మస్తాన్, సత్తార్, పెంచలనాయుడు, జక్రయ్య, ఖాదర్‌వలీ, ఆహ్వానితులుగా వేము పెంచలయ్య, గాడి సుధాకర్, కనగాల శ్రీనివాసులులను తీసుకొన్నారు. అనంతసాగరం మండల సిపిఎం కార్యదర్శిగా అన్వర్ బాషాను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని గ్రామాల శాఖ కార్యదర్శులు షబ్బీర్, దాదా మస్తాన్, నగులూరు వెంకటేష్, తిరుపతి నాయుడు, మహిళా శాఖ కార్యదర్శి విజయ లక్ష్మి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



జలకళ సంతరించుకున్న పూరేటిపల్లి చెరువు

చెరువులకు జలకళ..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చుట్టుపక్కల గ్రామాల చెరువులకు వరద నీరు వచ్చి చేరడంతో సగానికి పైగా చెరువులు నీటితో నిండాయి. పస్తుతం చెరువులకు జలకళ సంతరించుకుంది. మొన్నటిదాకా కాసిన ఎండ తీవ్రతకు బీటలు వారిన చెరువులు, నీటి కుంటలు, భూముల్లోకి నేడు నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. మొన్నటి వరకు వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షాలు భారీ ఊరటనిచ్చాయి. గుడ్లూరు మండల పరిధిలోని మొగుల్లూరు, చెరువు, చిన్న లాటరిపీ చెరువు,పూరేటిపల్లి, చెరువు కొత్తపేట, పోట్లూరు, ఏలూరుపాడు, తేట్టు పూరేటిపల్లి గుడ్లూరు గ్రామాల్లోని చెరువులకు సగానికి పైగా నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాళ్లపాడు ప్రాజెక్టు 14 అడుగులకు పైగా వరద నీరు చేరడంతో రైతులు సంతోషిస్తున్నారు. ఈ తుపాన్ ప్రభావంతో ఎటువంటి నష్టం వాటిల్లకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షం వ్యవసాయానికి లాభసాటిగానే ఉంటుందని రైతులు చెబుతున్నారు.

అవగాహనతో ఆస్టియోపోరోసిస్ నివారణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఎముకలు గుల్లబారడం (ఆస్టియోపోరోసిస్) వ్యాధిపై అవగాహన లేకపోతే వికలాంగులుగా మారే ప్రమాదం ఉందని నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బి.ఎల్.ఎస్. కుమార్ బాబు, సీనియర్ ఆర్థోపెడిక్ ,జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ కె. శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 20న ప్రపంచ ఆస్టియోపోరోసిస్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ ఎముకల్లో చేవ తగ్గిపోయి, ధఢత్వం కోల్పోయి, బోలుగా మారడాన్ని ఆస్టియోపోరోసిస్ అని అంటారని తెలిపారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకే ప్రతీ ఏటా అక్టోబర్ 20వ తేదీన ప్రపంచ ఆస్టియోపోరోసిస్ దినోత్సవంగా జరుపుకుంటారని వివరించారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కందుకూరు : వరద బాధితులు సహాయం కోసం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు రూ. లక్ష చెక్కును శనివారం మోపాడు గ్రామ ప్రజలు అందజేశారు.విజయవాడలో ఇటీవల సంభవించిన వరద బాధితులు సహాయార్థం కందుకూరు నియోజకవర్గ టిడిపిలో కార్యాల యంలో మండలంలోని మోపాడు గ్రామస్తులు రూ. లక్ష చెక్కును తమ వంతు సాయంగా ఎంఎల్‌ఎ నాగేశ్వం ఁరావుకి అందజేశారుమోపాడు గ్రావ ఁస్తులకు ఎంఎల్‌ఎ కృతజ్ఞతు తెలిపారు.



ఎంఎల్‌ఎకు చెక్కు అందజేస్తున్న మోపాడు గ్రామస్తులు

'వాక్ ఫర్ ఫ్రీడం' ర్యాలీ



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అంతర్జాతీయ మహిళా అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ ఎన్‌జిఒ ఆస్ట్రేలియా ఎ 21, ది మూవ్‌మెంట్ ఇండియా ముంబై వారి సహకారంతో గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో ఆత్మకూరు పట్టణంలో శనివారం సైలెంట్ వాక్ ఫర్ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరు సిఐ జి.గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక బిఎస్ఆర్ సెంటర్ వరకు సాగింది. అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజలు ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150మందిలో ఒకరు బానిసలుగా ఉన్నారని, బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు, చిన్నారులే బలి అవుతున్నారన్నారు. మానవ అక్రమ రవాణాలేని సమాజాన్ని అందరం చూడాలనుకుంటున్నామని, అందరికి అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహిస్తారని ఉమెన్ ట్రాఫికింగ్‌కు గురైన వారు హెల్ప్‌లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098, 181కు ప్రజల అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని సూచించారు. ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా తెలియచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సంస్థ వాలంటీర్లు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక అనే కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఎన్‌జిఒ ఆస్ట్రేలియా ఎ 21, ది మూవ్‌మెంట్ ఇండియా ముంబై వారి సహాయ సహకారాలతో గ్రామజ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో స్థానిక ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు షేక్ ఖాదర్‌బీ, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, వి సేవా ఫౌండేషన్ చైర్మన్ వినయ్ కుమార్, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ హైస్కూల్ పాతూరు కావలిలో మానవ అక్రమ రవాణా వ్యతిరేఖ నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా కావలి డిఎస్‌పి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ ఎ .21 నిక్ కెయిన్ ది మూవ్‌మెంట్ ఇండియా - సామ్ కోషి, ఎస్తర్ ఆన్నా కోషి, గ్వినేత్ ఫెలీషియా పోల్డాస్, గ్రామజ్యోతి సొసైటీ బి.సుభద్ర వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ అక్టోబర్ 19వ తేదీ స్వేచ్ఛ కోసం నడకనే బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు షేక్ ఖాదర్ బి, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చక్రపాణి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, వి సేవా ఫౌండేషన్ చైర్మన్ వినయ్ స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

చిత్రలేఖన పోటీలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు చిత్రలేఖన పోటిలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, శాంతిభద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల గురించి విద్యార్థి దశ నుండే తెలుసుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ జిలానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లైసెన్సు, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, అదేవిధంగా యూనిఫారం ధరించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని, ప్రయాణీకుల ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయన్న విషయాన్ని గుర్తుంచుకుని వాహనాలను నడపాలని సూచించారు. ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



కోర్టు ప్రాంగణంలో 'స్వచ్ఛ భారత్'

ప్రజాశక్తి-కావలి : కావలి కోర్టు ప్రాంగణంలో హైకోర్టు వారి సూచనల మేరకు ప్రతి నెల మూడవ శనివారంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా కోర్టు పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి శుభ్ర పర్చుకొన్నారు. అలాగే కోర్టు ప్రాంగణంలో కొన్ని చెట్లు కూడా నాటారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సింహ, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.పరుసురాం, అధ్యక్షులు సురేంద్ర రెడ్డి రెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



రీసర్వేపై గ్రామసభలు

ప్రజాశక్తి-దగదర్తి : రీ సర్వే సక్రమంగా చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ప్రభుత్వం రీసెర్వేపై గ్రామసభలను ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా మండలంలోని మారెళ్ళపాడు గ్రామసభను దగదర్తి డిప్యూటీ తహశీల్దార్ ఎం.గిరీష్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమికంగా కొన్ని తప్పులు జరిగినందున ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా చూడాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని వారన్నారు అంతేగాక మారెళ్ళపాడులో మొత్తం 46అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలు ఎక్కువగా పేర్లు మార్పు కోసం వచ్చాయని వారన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ, విఆర్ఎలు, ప్రజలు, అర్జీదారులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం



ప్రజాశక్తి-కావలి : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం కాలేరుగుంట గిరిజనులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనిబాషా మాట్లాడుతూ కావలి పట్టణ కొత్తబజార్ నివాసులైన పేరూరి.లక్ష్మీకాంతమ్మ ప్రథమ వర్థంతి సందర్భంగా వారి కుమారులు శివప్రసాద్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, సుమన్‌ల దాతృత్వంతో ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారి సాకారం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా, సంస్థసభ్యులు షేక్.చాన్‌బాషా పాల్గొన్నారు.

వ్యవసాయ సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో శనివారం ఆత్మకూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని అనంత సాగరం, ఆత్మకూరు, ఎఎస్‌పేట మండలాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ జి.లక్ష్మిమాధవి రబీ సీజన్‌లో సాగు చేసుకుబోయే వరికి అనువైన రకాలు, విత్తనశుద్ధి, నారుమడి పెంపకం, సమగ్ర ఎరువుల యాజ మాన్య మెళకువల గురించి అవగాహన కల్పించారు. మండలాల వ్యవసాయ అధికారులు కె.కిషోర్ కుమార్, పి.శ్రీధర్ రెడ్డి, టి.రజనీ, డిఆర్‌సి ఎఒ బి శ్రీనివాస చక్రవర్తి, వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-కావలి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన గాలిని పీల్చుకొని ఆరోగ్యంగా జీవించాలని కావలి సీనియర్ సివిల్ జడ్జీ, లోక్ అదాలత్ చైర్మన్ శోభ పేర్కొన్నారు. శనివారం కావలి సబ్‌కోర్టు ఆవరణలో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయస్థానాల ఆవరణను శుభ్రపరిచి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యత అని తెలిపారు. కోర్టు సిబ్బంది ఈ పరిసరాల పరిశు భ్రతలో పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రతను పాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ఇ.సుధాకర్, అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్టిట్ విక్రమ్ సిన్హా, స్పెషల్ న్యాయమూర్తి పరశురామన్, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండా రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఆత్మకూరు' అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి-మర్రిపాడు

సోమశిల, హైలెవెల్ కెనాల్, సంగం బ్యారేజ్ సాగునీటి ప్రాజెక్టులు, మూడు జాతీయ రహదారులు, రైల్వే లైను ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అన్ని రంగాల్లో ఆత్మకూరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో అనంతసాగరం, మర్రిపాడు మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

... మరమ్మతులకు రూ.5లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ.50వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ.10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో పెద్దఎత్తున ఉపాధి హామీ పనులను మొదలు పెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలన్నారు. ... అభ్యర్థన మేరకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలా నికి 50 గోకులాలను మంజూరు చేశార న్నారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ప్రతిఒక్క కార్యకర్త కూడా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ... కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. సమావేశంలో ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయ రామిరెడ్డి, రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వాగులవద్ద పరిశీలిస్తున్న తహశీల్దారు సుభద్ర

వాగుల్లో వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎడతెరపిలేని వర్షాలతో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా వాగుల్లో అడ్డంకులు వ్యర్థాలను తహశీల్దార్ ఎం.సుభద్ర తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా శనివారం మండల పరిధిలోని వడ్లమూడిపల్లి ఉదయగిరి ఎస్‌టి కాలనీ వాగులను ఆమె పరిశీలించి తక్షణ చర్యలో భాగంగా వడ్లమూడిపల్లి వాగుకు అడ్డంగా ఉన్న వ్యర్థాలను జెసిబి సహాయంతో తొలగించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగుల్లో అడ్డుపడిన వ్యర్థాలతో ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నట్లు సమాచారంతో ఎస్ఐ సురేంద్ర సిబ్బందితో కలిసి జెసిబి సాయంతో వ్యర్థాల తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. దాంతో వాగులో నీరు అప్పసముద్రం చెరువుకు సాఫీగా చేరుతున్నాయన్నారు. రెవెన్యూ సిబ్బందితో వరద ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం లోని వివిధ గ్రామాల అభివృద్ధికి రూ.82 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. మండలంలోని పెనుబల్లి గ్రామంలో గిరిజన కాలనీలో రూ.5లక్షల 80 వేలతో సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి శనివారం శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వారి ఆధ్వర్యంలో పల్లెలను పట్టణాల రీతిలో తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. గత పాలనలో 5 సంవత్సరాలు అభివృద్ధికి, సంక్షేమానికి నోచుకోలేదని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయినా సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో అందిస్తున్నారని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలోని కొందరు మహిళలు వివిధ సమస్యలు ఆమెకు తెలుపగా వెంటనే వారి సమస్యలను తీర్చే విధంగా గ్రామంలోని నాయకులతో ఆమె చర్చించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, గ్రామ నాయకులు మహేంద్ర, రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపిడిఒ శ్రీహరి, తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, దొడ్ల కోదండరామిరెడ్డి, బొర్రు రాము, సురేష్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉధృతంగా పిల్లాపేరు వాగు

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలం లో తుపాన్ ప్రభావంతో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ప్రవహిస్తున్నాయి. శనివారం కురిసిన భారీ వర్షానికి పిల్లాపేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దాంతో కనియంపాడు, రామాదేవులపాడు మధ్య రాక పోకలకు తీవ్రం అంతరాయం ఏర్పడింది.

రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై ఎస్ఐ రాజేష్ రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. బ్లాక్ స్పాట్ కావడంతో రాత్రుళ్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా బారికేడ్‌లకు రేడియం స్టిక్కర్లను అంటించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగ నియంత్రణ పాటించాల న్నారు. బ్లాక్ స్పాట్‌లుగా ఉన్న ప్రాంతాలలో వాహన దారులు పరిమిత వేగంతో వెళ్లాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించి తమ గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉదయగిరి

పల్లె పండుగ పంచాయతీ గ్రామ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేలటూరు కుర్రపల్లి బిసి కాలనీ జి.చెర్లోపల్లి, జి.చెరువుపల్లి గ్రామాలలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.22 కోట్ల 67 లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామాల్లో బాగా దెబ్బతిన్న రోడ్లను మొదటిగా నిర్మిస్తున్నామన్నారు. శకునాలపల్లికి రూ.19.20లక్షలు, నేలటూరుకు రూ.16.90 లక్షలు చెర్లోపల్లికి రూ.19.40 లక్షలు, చెరువుపల్లి రూ.29.5 లక్షలు నిధులతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నా మన్నారు. ఈ నిర్మాణాలు డిసెంబర్ లోపల పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామ పంచా యతీ వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని విమర్శిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో తాగు, సాగునీరు పెద్దపీట వేసి వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

అనంతరం కుర్రపల్లి పంచాయతీ టిడిపి నాయకులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఘనంగా స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ బయన్న, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సంధాని, తహశీల్దార్ సుభద్ర, ఎపిడి గాయత్రి దేవి, ఎంపిడిఒ అప్పాజీ, ఎంఇఒ తోట శ్రీనివాసులు, ఎపిఒ శ్రీనివాసులు, జనసేన నాయకులు రవీంద్ర, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విఎస్‌యు వి.సి. ప్రొఫెసర్ రాజేశ్వరరావు

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల మైదానం డి.ఆర్. స్పోర్ట్స్ కాంప్లెక్సో శనివారం ఉదయం విక్రమ సింహపురి అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంట్స్ ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను విక్రమసింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కర్ రావు ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎస్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత పాల్గొన్నారు. కార్యక్రమంలో జెబి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ సి.హెచ్. వెంకట్రాయులు, గేమ్స్ అబ్జర్వర్ ఎం.రవీంద్రబాబు, విమెన్ అబ్జర్వర్ డాక్టర్ సి.విజయ కళ, వి.ఎస్.యు. ఐ.సి.టి.గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దాదాపు 200మంది క్రీడాకారులు, యూనివర్శిటీ పరిధిలోని పలు కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆటల పోటీల కోసం రు.78వేల చెక్కును జె .బి. కళాశాల యాజమాన్యానికి అందజేశారు. పోటీల భాగంగా కబడ్డీ, టెన్నిస్ తదితర ఆటలపోటీలు నిర్వహించారు.

ప్రతి గ్రామంలో రీసర్వే

ప్రజాశక్తి-బిట్రగుంట

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో రీసర్వే పూర్తయిన మండలంలోని ప్రతి గ్రామంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని శనివారం తహశీల్దార్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివపురంలో ఏర్పాటు చేసిన భూ రీసర్వేలో కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం తహశీల్దారు, మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి, దేవాదాయ శాఖ, వక్ఫ్‌బోర్డు ప్రతినిధులు, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రతినిధి, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, గ్రామ సర్వేయర్ వారు హాజరై గ్రామములో రెవెన్యూ సంబంధిత సమస్యలు 22-ఎ, చుక్కల భూములు, పోషణల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా మార్చటం, అసైన్డ్ భూములను, ఆలీనేటెడ్ భూములు, ఖాతా నెంబర్లకు ఆధార్ నమోదు, రీసర్వే రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై అర్జీలను స్వీకరించి సమస్యలకు పరిష్కారం చూపుతూ గ్రామసభలను షెడ్యూల్ వారీగా సంబంధిత అధికారులు గ్రామాలకు హాజరు కావాలని అధికారులు ఆదేశించారు. సభలు నిర్వహించి తేదీలు 19 తేదీన సాంబశివపురం గ్రామంలోని ఎంపిపి స్కూల్లో గ్రామసభ, 23న మంగమూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో, 25న ఎస్‌విపాలెం గ్రామ సచివాలయం, 29న జక్కపల్లి గూడూరు గ్రామ సచివాలయం, నవంబర్ 5న ఉమా మహేశ్వరపురం, గ్రామపంచాయతీ కార్యాలయం, 7న తాళ్లూరు గ్రామ సచివాలయం, 8న యల్లాయపాలెం రైతు సేవా కేంద్రంలో పైన తెలిపిన తేదీలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు సురేష్ బాబు

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నల్లపరెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. గతంలో కోవూరు ఎంఎల్‌ఎగా జిల్లా వైసిపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతలు ఇవ్వడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ట్రూ అప్ ఛార్జీల పేరుతో
ప్రజలపై అదనపు భారాలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రజలపై ట్రూఅప్ పేరుతో రూ.8114 కోట్ల వసూలు చేయాలని ఐడియా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. గత ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో వివిధ రకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రభారాలు మోపింది. అయితే ఏదాది రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో ప్రచార సభల్లో టిడిపి నాయకులు ప్రజలు తమకు ఓట్లు వేసి అధికారాన్ని కట్టబెడితే ట్రూ అప్ ఛార్జీ పేరుతో గత ప్రభుత్వం ప్రజలపై మోపిన భారాల నుండి తాము వంటి భారాలు నుండి ఉపసమనం కలిగిస్తామంటూ భరోసా కల్పించింది. అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు చేసిన హామీలను తుంగలో తొక్కి మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనతో విద్యుత్ నియంత్రణ మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ట్రూఅప్ ఛార్జీలు 2022-23 సంవత్సరానికి రూ.8114కోట్లు వసూలు చేయాలని నిర్ణయించడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. అంతటితో ఆగకుండా 2023-24 సంవత్సరానికి సంబంధించి మరో రూ.11వేల కోట్లు పైగా విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు భారం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం రూ.20వేల కోట్లు ట్రూ అప్ ఛార్జర్ పేరుతో ప్రజలు దగ్గర నుంచి వసూలు చేయడం దుర్మార్గమంటూ సిపిఎం జిల్లా కమిటీ ఇప్పటికే పిలుపులో భాగంగా నగరంలోని విద్యుత్ భవన్ వద్ద ఆందోళన సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించింది. కరిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పండిటి విజయమ్మను అక్రమ తొలగింపు దుర్మార్గమంటూ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆశా వర్కర్లకు న్యాయం చేయాలంటూ వామపక్ష పార్టీలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాయి. జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు ఐదేళ్లుగా ఉందని ... రహదారి సంబంధిత ... భారీ వర్షాలకు ... నీరు రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాల్లోకి చేరకుండా అవసరమైన అన్ని చర్యలు కార్పొరేషన్ అధికారులు తీసుకున్నారు. ... ఆక్రమణలను అధికార యంత్రాంగం ... నగరంలో ... పలు కార్యక్రమాలు, ... ఉద్యమాలు ... మెరుపు ... జిల్లా అధికార ... నిర్ణయం తీసుకున్నారు. ఏదేమైనా టిడిపి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సభల్లో చేసిన హామీలను అమలు చేయాలని ప్రజలు, భవన నిర్మాణ రంగం కార్మికులు కోరుతున్నారు.



పాఠశాలలు కొనసాగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

కుర్రపల్లి ప్రాథమిక పాఠశాలను బిసి కాలనీలో కొనసాగించాలని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని పల్లె పండుగ గ్రామపంచాయతీ వారోత్సవాల్లో భాగంగా కుర్రపల్లి గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా సంబంధిత కుర్రపల్లి కాలనీ వాసుల అభ్యర్థన మేరకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి పాఠశాల ఒకటి నుండి ఐదు తరగతుల వరకు బిసి కాలనీలో కొనసాగించాలని అందుకు తగు చర్యలు చేపట్టాలని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, ఎంఇఒను ఆదేశించారు. ... అనంతరం తర్వాత ... అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ... స్వీట్స్, డ్రై ఫ్రూట్స్ అందజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ ... కన్వీనర్ బయన్న మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు మహేష్ రెడ్డి, ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, కుర్రపల్లి పాఠశాల ఉపాధ్యాయులు వైనఖాన, సిఆర్‌పిలు హాజీర్, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి-కావలి

వర్క్‌షాప్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకత పెరుగుతుందని తిరుపతికి చెందిన పద్మావతి ఐఐటి సొల్యూషన్ ప్రతినిధి పి.యోగానంద్ పేర్కొన్నారు. శనివారం డి.బి.ఎస్.లో జరిగిన పి.సి.బి. డిజైన్ వర్క్ షాప్‌లో విద్యార్థులకు పి.సి.బి. డిజైన్ గురించి ఒకరోజు అవగాహన కల్పించారు. ... సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్, టి.వి. లాంటి ఎలక్ట్రిక్ వస్తువులలో ఉపయోగించే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు తయారీ గురించి ఈ.సి.ఈ. విభాగం విద్యార్థులకు ఈ రెండు రోజుల వర్క్‌షాప్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన అన్ని శిక్షణ తరగతి ఇప్పించినట్లు, ఈ అవకాశం ప్రతి విద్యార్థి వినియోగించుకోని నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన నైపుణ్యాలను పెంచే ఇటువంటి వర్క్‌షాపులు విద్యార్థులకు అవసరమని దృష్టిలో ఉంచుకొని ఇటువంటి కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, ఇసిఇ విభాగం అధిపతి కె.వేణుగోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జస్టిస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-కావలి

అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసిన అంబటి లక్ష్మణరావు న్యాయవ్యవస్థకు వన్నెతెచ్చారని, ఆయన పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచారని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. జస్టిస్ లక్ష్మణరావు 82వయేట వయసులో మరణించడం సమాజానికి న్యాయవ్యవస్థకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ లక్ష్మణరావు నీతి నిజాయితీకి నిలువుటద్దమని, నిరాడంబరంగా జీవిస్తూ ఆదర్శవంతమైన సమాజం నిర్మాణానికి తన వంతు కృషి చేసిన సామాజిక మేధావి అని ఆయన పలువురికి ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు.

సిపిఎం శాఖ మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు



: 20వ డివిజన్ సిపిఎం మొదటి మహాసభ నిర్వహించారు. ప్రజా సంఘాల వారీగా పని విభజన, ప్రాంతాలవారీగా పని విభజన చేసి రూరల్ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. మహాసభ 20 డివిజన్ కార్యదర్శిగా నల్లంద రమణయ్యను ఎన్నుకున్నారు.



వాగు ప్రవాహం పరిశీలన

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని గంగిరెడ్డి పాలెం పంచాయతీ బట్టువారి పాలెం గ్రామానికి గంగిరెడ్డి పాలెం గ్రామానికి మధ్యలోని వాగు శనివారం కురిసిన భారీ వర్షానికి ఉధతంగా ప్రవహిం చడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపో యాయి. గతంలో ఎన్నోమార్లు అధికారు లకు ప్రజాప్రతి నిధులకు తెలియజేసి న ఫలితం శూన్యమైంది. ఎన్నికల సమ యంలో ఆర్భాటంగా ఆ హామీలిచ్చి ఎన్నికలు కాగానే వాటిని గాలికి వదిలేస్తున్నారు. ప్రజల సమస్య మాత్రం ఈ విధంగా ఇబ్బంది కరంగా మారుతుందని ఈ గ్రామ ప్రజలు వాపోతున్నారు. వాగు సుమారు నడుము లోతు ప్రవహిస్తుండడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. కనీసం అత్యవసర పనులపై కూడా వెళ్లేందుకు వీలు లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ్రామానికి చేరుకుని వాగు ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తుల కోరిక మేరకు సంబంధింత ఉన్నతాధికారితో ఫోన్లో మాట్లాడుతూ గతంలో జరిగిన ఎస్టిమేషన్ కాకుండా ప్రస్తుతం తాజాగా బ్రిడ్జి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని సూచిం చారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఎస్ మాధవ, తహశీల్దార్ చొప్ప రవీంద్రబాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.వరప్రసాద్, స్థానిక నాయకులు కె శ్రీనివాసులు, బొమ్ము కొండారెడ్డి, పిచ్చిరెడ్డి, ఆర్.శ్రీనివాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే పల్లెపండుగ లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను అభివృద్ధి చేయడమే 'పల్లెపండగ' కార్యక్రమం ముఖ్యోద్దే శమని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నా రు. మండలం లోని కొత్తపాలెం గ్రామ పంచా యతీలో శనివారం పల్లెపండుగ కార్యక్రమం జరిగింది. టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతున్నా యన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర, ముత్యాల శ్రీనివాసులు, కొనతం రఘు బాబు, మన్నెం జితేంద్ర గౌడ్, బొబ్బే పల్లి సురేష్ నాయుడు, చేవూరు శ్రీ నివాసులు పాల్గొన్నారు.

పల్లెల్లో అభివృద్ధి సంబరాలు

ప్రజాశక్తి-విడవలూరు



శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ఐదేళ్ల పాటు అభివృద్ధి ఆనవాళ్లే లేని పల్లెటూళ్లు పల్లె పండుగ కార్యక్రమంతో ప్రగతి పథంలో దూసుకు పోతున్నాయని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇందిరా నగర్, వావిళ్ల గ్రామాలలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాన చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. మండల పరిధిలో 82 లక్షల వ్యయంతో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమ ంలో పాల్గొనేందుకు విడవలూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి జోరు వానను సైతం లెక్క చేయకుండా జనం ఎదురేగి స్వాగతం పలికారు. స్థానిక సమస్యల పై పలువురు వినతి పత్రాలు సమర్పిచారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడు తూ అభివృద్ధి ఫలాలు గ్రామ స్థాయికి చేర్చాలి అన్న ఆశయంతో ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరో వైపు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రెయిన్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దశల వారీగా రానున్న ఐదేళ్లలో ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో పూడిక తీసే కార్యక్రమం చేపట్టినందుకు మండల రైతాంగం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా ఎక్కడైనా రోడ్లు, కాలువల కు గండ్లు పడి ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులు పరస్పరం సమన్వయ ంతో పని చేయాలని అధికారులను ఆదేశిం చారు. అత్యవసర పరిస్థితులలో అవసరమైతే విపిఆర్ ఫౌండేషన్ కు చెందిన ప్రొక్లైన్ వినియోగించు కోవాలని అధికారులకు సూచించారు. గత ఐదేళ్లుగా మౌలిక సదు పాయాల ఊసే లేని గ్రామాలలో దాదాపు రూ.4500 కోట్ల వ్యయంతో రాష్ట వ్యాప్తంగా 30 వేల అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి తొలి దశలో భాగస్వా మ్యం దక్కని గ్రామాలను గుర్తించి మలిదశలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. దీపావళి నుండి అక్క చెల్లెమ్మలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె చంద్రశేఖర్, చెముకుల శ్రీనివాసులు, చెముకుల కృష్ణ చైతన్య, వంశీ కృష్ణా రెడ్డి, ఆవుల వాసు, అడపాల శ్రీధర్ రెడ్డి, హరిరెడ్డి, గుడి హరి కుమార్ రెడ్డి, శ్రీనాథ్ యాదవ్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపును తొలగించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు, కార్యకర్తలు

మండలంలోని నరుకూరు గ్రామంలో జనని వాసాల మధ్య మద్యం షాపు ను తొలగించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి. శివ కుమారి, షేక్ మస్తాన్‌బీలు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు మారుబోయిన రాజా ఆధ్వర్యంలో ఐదు రోజులుగా స్థానిక ప్రజలు, మ హిళలు పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆం దోళనకు మద్దతుగా శనివారం పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నరుకూరు సెంటర్లో మద్యం షాపు పెట్టడాన్ని ఐద్వా వ్యతిరేకిస్తోంద న్నారు. మద్యం షాపు పక్కనే సాయిబాబా గుడి, రాజ రాజేశ్వరి దేవాలయం ఉన్నాయని తెలిపారు. ఈ మద్యం షాపు వలన గతంలో ప్రజలు, ముఖ్యంగా మహిళ లు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇక్కడ మద్యం షాపు ఏర్పాటును వ్యతిరేకి స్తూ ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారంలోని తెలుగుదేశం ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకువచ్చి షాపులను పెంచే విధంగా మద్యం ధరలను తగ్గించి ప్రజలతో తాగించి మద్యాంధ్రప్రదేశ్‌గా తయారు చేయడానికి సిద్ధమైందని వారు విమ ర్శించారు. గతంలో కన్నా అదనంగా 800 షాపులకు లైసెన్సులు ఇచ్చి మహిళల మానప్రాణాలతో ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని దుయ్య బట్టారు. నరుకూరు గ్రామం నుంచి మద్యం షాపును తొల గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామస్థాయి లో జరిగే ఈ పోరాటాన్ని జిల్లా స్థాయిలోకి తీసుకెళతామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

నీట మునిగిన ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు



కాలనీలోకి నీరుచేరిన దృశ్యం

మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి భారీగా కురిసిన వర్షానికిబీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, సుజాతనగర్ కాలనీలో నోట ముని గాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వర్షానికి నీటి మునిగిన ప్రాంతాలను పరిశీలించి ఇంటి యజమా నులను పరామర్శించారు. వారికి కావాల్సిన సహాయ చర్యలను పంచాయతీ, రెవెన్యూ అధికారులకు తెలియపరిచారు. వెంటనే స్పందించి వరదల వల్ల నీటి మునిగిన ప్రాంతాలు వారికి ఇలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఆర్‌డిఒ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

బాధితులకు భోజన ఏర్పాట్లు

వర్షం కారణంగా నీటి మునిగిన కాలనీ వాసులందరికీ ఇంటి యజమానులకు అందరికీ భోజనం ఏర్పాట్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఏర్పాటు చేశారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేదానికి అవసరమైన సహాయ చర్యలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఈఓ మండల, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పని ఒక్కటే బిల్లులు మూడు..!

-రూ.కోటి నిధులు స్వాహా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఒక్క పని చేసి మూడు వేర్వేరు పేర్లతో బిల్లులు చేసి కోట్లాది రూపాయల నిధులు స్వాహా చేసిన ఘటన ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసిపి ప్రభు త్వంలో ఓ ప్రజాప్రతినిధి దొంగ బిల్లులతో దోచుకున్న ప్ర జాధనం గురించి సేకరించిన మేరకు వివరాలు ఇలా వు న్నాయి.. ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పంచాయ తీ ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలన్న ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వ పాలనలో నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు ముత్తుకూరు నుంచి కృష్ణపట్నం వ రకు సుమారు మూడు కిలోమీటర్లు పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు 30 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఒకే ఒక్క పని కోసం మూడు బిల్లులు పెట్టి వైసిపికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధి దాదాపు కోటి రూపాయలు వరకు దోపిడీకి పాల్పడడం గమనార్హం. ఈ దోపిడీలో పంచాయతీ శాఖ అధికారులకు కూడా భాగం ఉందని తెలుస్తోంది. అధికారులకు తెలియకుండా బిల్లులు మంజూరయ్యే అవకాశం లేదు. అంతేకాకుండా అధికారులకు తెలియకుండా ఒక్క పని కోసం మూడు బిల్లులు చేయడం అనేది అసలు జరగదు. ఒక్క పైప్ లైన్ పని కోసం మూడు బిల్లులు మం జూరు ఆయినప్పటికి కృష్ణపట్నం పంచాయతీకి నేటి వ రకు చుక్క నీరు విడుదలకాక పోవడం. వైసిపి ప్ర భుత్వ పాలనలో ఈ ప్రజాప్రతినిధి ఎంత మేరకు అవ కాశం ఉంటే అంత మేరకు ప్రజాధనాన్ని దోచుకున్నట్లు గ్రామంలో ప్ర చారం జరుగుతోంది. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ప్రజాప్రతినిధి 2019లో మంజూ రైన నిధుల దగ్గర నుంచి నేటి వరకు ఎవరికీ తెలియ కుండా వ్యూహాత్మకంగా పావులు కదిపి కోట్లాది రూపాయల దోపిడీకి పాల్పడినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దొంగ బిల్లుల కోసం ఈ నాయకుడు పంచాయతీరాజ్ శాఖ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపు లు ముట్టజెప్పి ఇబ్బడి ముబ్బడిగా అంచనాలు వేయించారని పలువురు అంటున్నారు. అడ్డదారిలో నిధులు బొక్కినా పంచాయతీలో పనులు చేయలేదని గ్రామస్తులు విమర్శలు ఎక్కుపె డుతున్నారు. పైప్ లైన్ నిర్మాణం కోసం విడుదలైన నిధులు వివరాలు తెలియజేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీ పెట్టి నప్పటికీ అధికారులు నేటికీ సమాచారం ఇవ్వకపోవడం తో నిధులు స్వాహా అయ్యాయని జరుగుతున్న వాదన కు బలం చేకూరుతోంది. ఏదేమైనా ఒక్క పని కోసం మూడు బి ల్లులు మంజూరైన అంశంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

నేడు ప్రత్యేక హోదా సాధన సమావేశం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ప్రత్యేక హోదా సాధనపై సమావేశం జరుగుతుందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు కోసూరు నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ప్రజలను సమీకరిం చేందుకు శనివారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇస్కపాలెం గ్రామంలో నారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షు లు భీమారెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పా టు చేస్తున్నట్లు చెప్పారు.

పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

ప్రజాశక్తి-వింజమూరు: మండలంలో శనివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా ఉరుములు మెరుపులతో కూడిన జోరు వర్షానికి కొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నాయి. వీటివలన ఊటుకూరు, తక్కెళ్లపాడు, వింజ మూరు, సుజాతనగర్ కాలనీ, ఎస్సీ కాలనీలో వర్షం నీరు ఎక్కువగా రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన సైడు కాలువలు, అంతర్గత రోడ్లు ఏర్పాటు లేనందున జననివాసాలోనికి వర్షపు నీరు వస్తున్నదని కాలనీ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.



సర్టిఫికెట్లను అందుకున్న విద్యార్థినులు

బాలికలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిం చిన వ్యాసచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీల లో విజేతలుగా నిలిచిన బాలికలకు బహు మ తులు అందజేశారు. వివరాల మేరకు.. అంతర్జాతయ బాలికల ది నోత్సవాన్ని పురస్కరి ంచుకుని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన బాలికలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం బహుమ తుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. బహుమతి పొందిన విద్యార్థులకు రూ.2 వేలు వంతున నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆ రోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య, జిల్లా వి ద్యాశాఖ అధికారి పి వి జె రామారావు, జిల్లా మెడికల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కనకారావు, జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఎక్కడ ఇటువంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించాలని శనివారం విడవ లూరు ఎంపీడీఓ కార్యాలయ సమావేశంలో అన్నారు. ఎంపీపీ కాయల సౌందర్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం లో ఎంపీడీఓ నగేష్ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయతీలలో మంచినీటి సదుపాయాలు వలన ఎవరు ఇబ్బంది పడకూడదన్నారు. వర్షాకా లం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురు గు నీరు ఎక్కడ నిల్వ లేకుండా డ్రెయినేజీ వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు, మండలంలో ఏ పంచాయతీలో గాని చెత్త రోడ్లపై వేయ రాదన్నారు. పారిశుధ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పు డు శుభ్రపరచాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రత్యేక చొరవతో సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.